సంపుటి:9
సంచిక : 10
జనవరి : 2010

# రచన
ఇంటింటిపత్రిక

206

పేజీలు : 100
వెల : రూ.25/-

ముఖచిత్రం : **కోతిరాతలు** (2004-05) చిత్రకారుడు : *Gautham S. Baichapur*

చిరునామా : 1-9-286/2/P, "యద్దనపూడివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : వివర్ణ నీలి బిందువు - ఎలక్ట్రాన్ 16

## కథలు

అనువాద కథ :: నిర్ణయం
- తమిళం : ప్రపంచన్ :: తెలుగు : జి.సి.జీవి 12
కథాపీఠం కథ :: మల్లీశ్వరి మాయమైంది
- డి. వెంకట్రామయ్య 18
అంతు దొరకదు
- జంధ్యాల మాలతి 42
వదినా - గొబ్బెమ్మా
- రాయవరపు ఆదినారాయణరావు 46
పల్లెనిద్ర - ఎలక్ట్రాన్ 49
కథాపీఠం కథ :: ఎల్లల నడుమ
- శ్రీవల్లీ రాధిక 64
మగవాడు
- సి. మనస్విని 70
చక్రభ్రమణం - గన్నవరపు నరసింహమూర్తి 74
పాకుడు - భమిడిపాటి గౌరీశంకర్ 87

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 206
నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
సాహితీ వైద్యం - వసుంధర 55
రచనాసమీక్ష - పి.వి.ఆర్. 92

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 29
రాధాకళ్యాణం
- అల్లాడ స్నేహలత 79
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో ప్రత్యేక రచన .....

**నా రేడియో అనుభవాలు :: డి. వెంకట్రామయ్య**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

ఎవరి పిల్లలు వాళ్లకి వండర్ కిడ్స్.
ఎవరి ప్రియురాలు వాళ్లకి జగదేక సుందరి.
ఎవరి ప్రియుడు వాళ్లకి జగదేక సుందరుడు.
ఎవరి అందం వాళ్లకి మనోహర సౌందర్యం.
ఎవరి ఇల్లు వాళ్లకి స్వర్గధామం.
ఎవరి సాహిత్యం వాళ్లకి "అనితరసాధ్యం".
మరికొంచెం వివరంలోకి వెళ్తే –

ఎవరి కథ వాళ్లకి అద్భుతం! కథాసాహిత్యానికే మణిహారం!! దానికి సరైన గుర్తింపు రాకపోతే...?!?!?! గుర్తించని – గుర్తింపు ఇవ్వని వాళ్లు...?!?!?!

రోజూ మనం అనేకరకాల వేధింపుల గురించి వింటుంటాం... పేపర్లలో చదువుతుంటాం ... విజువల్స్‌లో విశృంఖలంగా చూపెడ్తుంటే చూస్తుంటాం...భరిస్తుంటాం – చేసేదిలేక!

పత్రికా సంపాదకులూ ఇందుకు మినహాయింపు కాదు. రచనలు పత్రికకు జవం–జీవం. వాటిని అందించే రచయితలంటే మాకు అత్యంత గౌరవం, అభిమానం. కాని, కొందరు రచయితల అసహనం, అతిశయం చాలా సందర్భాల్లో భరించలేని కంపరం కలిగిస్తూ ఉంటుంటుంది. మచ్చుకు –

'నే కథను పంపి నాలుగు వారాలైంది. ఇంకా ఎప్పుడు ప్రచురిస్తారు?'

'మీరు కథ వేస్తానని చెప్పి ఆర్నెల్లయ్యింది. ఇంకా ఎప్పుడు వేస్తారు?'

'మీ పోటీకి పంపిన కథ అద్భుతమైందనీ, మొదటి బహుమతి రావాల్సిందనీ మా నాన్న చెప్పారు. మీరు సాధారణ ప్రచురణకు ఎంపిక చేశారు. మీకు గొప్ప కథను గుర్తించడం చేతకాదు. నా కథని ప్రచురించవద్దు'

'నా కథ సినిమాకి బ్రహ్మాండంగా సూటవుతుంది. ఫలాని ఫలాని వాళ్లు నటీనటులు. తెలిసిన వాళ్లకి చెప్పి సినిమా తీయించండి'

'కథాసంపుటి వేసుకుంటున్నాను – వెంటనే నా కథని వేయండి'

'నా కథ పంపి చాలా రోజులైంది. ఆలస్యం అయింది కాబట్టి తిప్పి పంపండి' (తగిన సూచన పాటించని సందర్భం).

'నా కథని ఫలానా గొప్ప రచయిత చదివి బాగా మెచ్చుకున్నారు కాబట్టి మీ పత్రికలో తప్పక వెయ్యండి'

'మీ పత్రికలో వచ్చిన కథలు ఫలాని వాళ్లు వేసే సంకలనాల్లో చోటు 'సంపాదించు' కోవడం లేదు. నేను పంపిన గొప్ప కథలాంటి కథలను ప్రచురించకపోవడమే అందుకు కారణం. కాదంటారా?'

'మీ పత్రికలో సమీక్ష కోసం నా పుస్తకం పంపుతున్నాను. సమీక్ష వేసిన పత్రిక కాపీ తప్పకుండా పంపండి'

'ఈ కథల పుస్తకంలో మీ పత్రికలో పడ్డ నాలుగు కథలున్నాయి. రివ్యూ బాగా రాయించండి'

'మీ కోసం నా పుస్తకానికి సమీక్ష రాయించి మరీ పంపుతున్నాను. త్వరగా ప్రచురించండి'

'నాది చాలా గొప్ప పుస్తకం. కొని సమీక్షించండి'

'సమీక్ష కోసం పుస్తకాలు ఇస్తున్నాను. ఒక సంవత్సరానికి చందా కూడా కడుతున్నాను'

'తెలుగు రాయడం రాని రచయితలను పాట్రనైజ్ చేస్తూ మంచిగా రాయబడ్డ నా కథను వెయ్యడంలేదు' (ఆ కథలో తెలుగు పదాల శాతం అరవై మాత్రమే!).

ఇలాంటివి ఇంకా ఇంకా... చాలా చాలా వినపడుతూ, కనపడుతూనే ఉంటాయి తరచుగా. ఇదే విషయం ఓ తోటి సంపాదకుడితో ప్రస్తావిస్తే, " మీకేమన్నా చాదస్తమా ఇలాంటివన్నీ పట్టించుకుంటూ ఉంటారు. మాకు రోజుకి డజను దాకా ఇలాంటి పితూరీలు వస్తుంటాయ్. మా క్లీనర్స్ నానా గొడవా పెడ్తుంటారు మీ చెత్తబుట్టలు ఖాళీ చేయడం మా వల్ల కావడంలేదంటూ. మీరూ ఓ పెద్ద చెత్తబుట్ట ఏర్పాటు చేసుకోండి" అని సులువు చెప్పాడు. ఇంకా – " ఇలా వేధించే నాళ్లని మేం బ్లాక్‌లిస్ట్ చేస్తాం. మీరూ అలాంటి లిస్ట్ డెవలప్ చేయండి. ప్రాణం సుఖపడ్తుంది" అనీ ఉపదేశించేడు.

మరి ....కిం కర్తవ్యం....?!?!?!?!

శాయి

**206**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తర రచన



శ్రీ బాలి వ్రాసిన 'ఆమె పాట' కథ నాకు చాలా నచ్చింది. తామెచ్చిన కళను ఎదుటి వాళ్ళతో నిమిత్తం లేకుండా తమకు తాముగా ఆరాధిస్తూ ఎంతగా ఆనందపడవచ్చో ఈ కథ ద్వారా అందరకూ తెలిసొస్తుంది.

– అద్దంకి వేంకటేశ్వరరావు

*(నవీ ముంబయ్)*

'రచన'కి అప్పుడే పద్దెనిమిది సంవత్సరాలు నిండాయంటే ఆశ్చర్యంగా వుంది. ఇంకా నిన్న మొన్నటి పసిపాప, తప్పటడుగులు వేస్తూ నడకలు నేర్చిన బాల అప్పుడే యౌవనాన్ని సంతరించుకుందన్న ఆడపిల్లలాగ అనిపిస్తోంది. సందర్భానుసారంగా ఈ నెల ముఖచిత్రం 'ఆమె పాట' పదహారణాల పడుచుపిల్ల తన సంగీతాన్ని విన్పిస్తున్నట్లుగా వుంది. ఆదినుంచి పత్రికారంగంలో 'రచన'కి ప్రత్యేక స్థానం వుంది. మంచి మంచి కథలను అందించడం 'రచన'దే పైచేయిగా వుంటోంది. ప్రతీ సంచికా కూడా పదికాలాలపాటు దాచుకుని మళ్ళీ మళ్ళీ చదువుకునే పత్రిక 'రచన' ఒకటే! ఇది అతిశయోక్తి కాదు. కాని ఈ పత్రికని ఒక అసిధారావ్రతంలా నడుపుతున్న శ్రీశాయిగారు ఎంతైనా అభినందనీయులు.

కాకపోతే చిన్న విన్నపం. పాఠకులకి ఇదివరకు పోటీలు చాలా వుండేవి. కథల మీద విశ్లేషణలు ప్రచురించడం ప్రారంభిస్తే మాలాంటి సామాన్య పాఠకులకి ఉత్సాహం వస్తుంది.

ఇకమీద కూడా 'రచన' తన స్థాయిని ఇదే కొనసాగిస్తూ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలతో....

– వేదుల పార్వతి *(హైదరాబాద్)*

డిశంబరు 'రచన'లోని కథలన్నీ సింప్లీ సూపర్బ్. ఏది బాగుందని వ్రాయాలో తెలియలేదు.

'వృత్తం' కథ సగటు మధ్యతరగతి మహిళ వుద్యోగస్తురాలు యొక్క దినచర్యకి అద్దం పడుతూంది. వారి దినచర్య కళ్ళకు కట్టినట్టుగా వ్రాసేరు రచయిత. సరోజ, భర్త, వాళ్లబ్బాయికి బొంబాయిలో వుద్యోగం వచ్చేక వాడి చదువు కోసం పడ్డ కష్టాలన్నీ మర్చిపోతారు. మరుపనేది మానవుల కిచ్చిన వరం. అలాగే, సరోజ తాను టూవీలర్ కొనుక్కోడం, పిల్లల కోసం ఒక గదిలోనే కాల క్షేపం చెయ్యడం లాంటి చిన్న చిన్న సరదాలు త్యాగం చేసారు.

అలాగే వినయ్, భార్య పెద్ద వుద్యోగాలు చేస్తూ పిల్లలకి యింకా సౌకర్యవంతమైన జీవితం యివ్వటానికి, వారి కుటుంబ జీవితం మర్చిపోయి, మర మనుషులులాగా డబ్బు సంపాదనలో పడ్డారు. మరి తరువాతి జనరేషన్ ఎలా వుంటారో వూహించ లేనిది. రచయితకి ధన్యవాదాలు.

'పిచ్చోడు' కథ చిన్న రైతులు సాధకబాధకాలు వారు, ఆర్థికంగా చితికిపోయి, ఆత్మహత్యలు చేసుకోడానికి ప్రేరేపించిన కారణాలు విశదీకరించారు.

ఇక సలీంగారి 'నెగిటివ్' కథ నేటి విజ్ఞానం ఎంతవరకు ఎదిగిందో చెపుతూ, మానవ క్లోనింగు యొక్క లాభనష్టాలను బేరీజు వేసి విశదీకరించింది.

మేము 1985లో యూరపు, అమెరికా వెళ్లేం. అప్పుడు మేము కూడా స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, నయగరా చూడకుండానే వచ్చేశాం. మాకు తోడు శాయిగారు కూడా అలా చేశారన్నమాట.


– కె. రమణమ్మ *(విశాఖపట్నం)*

డిశెంబర్ 'రచన'లో శ్రీ సంపత్ కుమారుగారు రాసిన "పెద్దలకు కాలం చెల్లినట్లేనా?" – చూసారా నేను కూడా "పెద్ద కథలకు కాలం చెల్లినట్టేనా" ను "పెద్దలకు" అని కుదించాను. ఈ కుదింపులో వ్యాపార (కమర్షియల్) పత్రిక. అధిపతుల నియంత్రణ లేదు. శ్రీ సంపత్కుమారిగారి రచన కూలంకషంగా

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. డిసెంబర్, 2009 'రచన'లో ప్రచురింపబడిన –* **ఋణం : కర్లపాలెం హనుమంతరావు ; తేడా! : కోనే నాగ వెంకట ఆంజనేయులు** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* – సంపాదకుడు




ఉండడమేకాక కొందరు రచయితల అభిప్రాయాలను పొందుపరిచారు. ఇది నిజంగా ఒక "పరిశోధన" వ్యాసం. వారికి, మీకు నా అభినందనలు.

ఒకానొకప్పుడు "కథలు", "పేజీ కథలు", "కాలం కథలు", "కార్డు కథలు" వచ్చాయి. ఈ మధ్యన ఒక పత్రిక అర నిముషం కథలను ఆహ్వానించిందని విన్నాను. ఈ నియమ నిబంధన ఆకాశవాణి వారు ప్రసార సమయం ప్రకారం కథలను నాటక, నాటికలను ఆహ్వానించడం సబబే కదా?

ఇకపై కథలన్నీ మనిషి నిడివి, ఆకారం ప్రకారం షర్టు కుట్టాలిగా. ఈనాటి కథల పేజీల నిబంధన 'కథారచయితలకు' ఒక దర్జీపని లాంటిది. నాలాంటి ఔత్సాహిక కథారచయితల కథలకు "తిరుగు టపా" యే పర్యవసానం, షర్టు కుదరక.

చివరన వ్యాస రచయిత సూచించినట్లుగా, పెద్ద కథల పోటీలు / అంటే నిడివి నిబంధనలేని వాటిని నిర్వహించి రెండు మూడు సంచికలుగా విభజించి ప్రచురించవచ్చు.

వనలలు ధారావాహికంగా ప్రచురించే పత్రికలు ఈ పద్ధతిని అవలంబించడం కష్టం కాదు. మన 'రచన' మాసపత్రిక తప్పకుండా అనుసరించవచ్చు.

పెద్ద కథలు (నిడివిని బంధనలు లేని) పోటీ మన 'రచన' నిర్వహించాలని నా మనవి.

ఈ నిడివి నిబంధనలు లేని కథలను 'రచన' ఆహ్వానించడం ఒక పరిష్కారం.

ఈ మధ్యన "కథను సాగదీస్తే నవలవుతుందని" అన్నారు కొందరు. రచయిత ఇటువంటి కామెంటు రాకుండా చూసుకోవాలి.

మన 'రచన' కమర్షియల్ పద్ధతిలో నడవడలేదు కదా? అదే నిజమైతే దాని ధరను రూ|| 25/- ఎప్పుడో చేసేది.

ఎస్ఎంఎస్‌ల లాగా –
సంక్షిప్త రామాయణం "కట్టె, కొట్టె, తెచ్చె" గాను –
రామాయణ పారాయణ, సులభతరం.
సమయ కుదింపుకు వీలుగా –
ఆ దౌరాయత పోవనాదిగ మనం
హత్వా మృగం కాంచనం
వైదేహీహరణం, జటాయు మరణం,
సుగ్రీవ సంభాషణం
వాలీ నిగ్రహణం, సముద్ర తరణం
లంకాపురీ దహనం
ప్రశ్చాత్ రావణ కుంభకర్ణ హననం
ఏతద్ది రామాయణం

నేను పాఠకుడిని. 'రచయిత'గా శ్రీ వసుంధరగారి సాహితీ వైద్యం ద్వారా 'రచన' పత్రికలో ఏడు వరకు కథలు ప్రచురితమైనందుకు మీ ఇరువురుకి కృతజ్ఞతలు.

మీ ఉత్తరాల శీర్షిక రెండు పేజీలకే పరిమితమైంది. కనుక మీరు దీనిని ఎడిట్ చేసి ప్రచురించండి. లేదా సాహితీ వైద్యంలో ఉత్తరాలకు నిడివి నియంత్రణ లేదు. కావున దానిలో, ఇతర పాఠకులకు ప్రయోజనకరంగా ఉంటుందంటే ప్రచురించండి.

దాదాపు రెండు సంవత్సరాల నుండి కథాప్రహేళిక ఫలితాలు రాలేదు. కనీసం 3, 4 నెలల కొకసారైనా ప్రచురిస్తే బాగుంటుంది.

*– పెద్దాడ వేంకటేశ్వర్లు (సికా నగర్)*

# మల్లీశ్వరి మాయమైంది!

ఓ. వెంకట్రామయ్య

మాయ–మర్మం తెలిసిన మాన్యులు అల్పం.
తెలియని సామాన్యులు అనల్పం.
ఐనా జగమే మాయ!
– వసుంధర

కథాపీఠం



**మల్లీశ్వరి మహా పతివ్రత.
కాదంటే కళ్ళుపోతాయి.**

అయినా లోకులు కాకుల్లాంటి వాళ్ళు గనక ఏవో కారుకూతలు కూస్తూనే వుంటారు. అవన్నీ మనం పట్టించుకోకూడదు. మల్లీశ్వరి మొగుడు మాధవరావు వట్టి వెర్రికుట్టె అనీ, అతగాడి కళ్ళకీ, చెవులకీ గంతలు కట్టేసి, వోమూల కూచోబెట్టి మల్లీశ్వరి తన ఆటలు తాను సాగించుకుంటోందనీ, పరాయి మగాళ్ళతో కులుకుతోందనీ కుళ్ళు కూతలు కూస్తున్నారుగాని, మల్లీశ్వరి అటువంటి మనిషి కాదు. ఆమె నాకు బాగా తెలుసు. మల్లీశ్వరి మొగుడు మాధవరావు అంతకుముందే తెలుసు. 'మల్లీశ్వరి మామూలు మనిషి కాదు...దేవత' – అని మాధవరావే గతంలో అనేకమార్లు నాతో అన్నాడు. కాలేజీ రోజుల్లో ఈ మాటలే కాస్త మార్చి 'మల్లీశ్వరి మామూలు మనిషి కాదురా....దేవకన్య' అనేవాడు. అయితే ఆ మాట మాధవరావొక్కడే కాదు, కాలేజి కుర్రాళ్ళలో కనీసం సగం మంది అనేవారు.

మాధవరావు, మల్లీశ్వరీ కాలేజీలో నా క్లాస్‌మేట్స్.

❖ ❖ ❖

ఫీజులన్నీ కట్టాలేగాని ఇంటరైనా, డిగ్రీ కోర్సులైనా ఎంచక్కా ఎన్నేళ్ళయినా చదువుకునే సౌకర్యం వుండేది మా కాలేజీలో. ఆ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటూ

( మిగతా భాగం పత్రికలో చదవండి)



కొత్త సీరియల్ ప్రారంభం!

# ఉల్లాసంగా... ఉత్సాహంగా...

'వసుంధర'

## నాంది

ఇంద్రప్రస్థంలో సుయోధనుడి భంగపాటుకి ఫలితం కురుక్షేత్ర మహాసంగ్రామం. పాటలీపుత్రంలో చాణక్యుడి భంగపాటుకి ఫలితం మౌర్య సామ్రాజ్యానికి అంకురార్పణ. అవి పురాణాలైనా, ఇతిహాసాలైనా – భంగపాటుకీ, ఫలితానికీ మధ్య కమనీయ కావ్యానికి ఊపిరులందించే ఎన్నో రసమయ ఘట్టాలు!

అపహాస్యానికి ప్రయత్నించేవారు ఫలితం గురించి ఆలోచించకపోతే – అపహాస్యానికి చింతించాలా? కావ్యోదయానికి మురిసిపోవాలా?

ఏదేమైనా ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజి స్టూడెంటు రఘు కూడా – తన మిత్రుడు గణేష్ గెస్ట్‌హౌసులో, ఓ మహాకావ్యానికి పునాదివేసే ప్రయత్నంలో ఉన్నాడు....

గణేష్ తండ్రికి ఆ నగరంలో ఓ పెద్ద కన్సల్టెంట్ ఫర్మ్ ఉంది. దానికున్న మూడు గెస్ట్‌హౌస్‌లలో ఒకటి – కావాల్సినప్పుడల్లా ఉపయోగించుకునే స్వతంత్రం గణేష్ కుంది. క్లాస్‌మేట్ రఘు గెస్ట్‌హౌస్ చూస్తానంటే ఆ సాయంత్రం అక్కడ మీటింగు ఏర్పాటు చేసాడు గణేష్.ఇద్దరూ గెస్ట్‌హౌస్ రూంలో ఎదురెదురుగా సోఫాల్లో కూర్చుని కాసేపు కాలేజి కబుర్లు చెప్పుకున్నాక – నెమ్మదిగా తన ప్రపోజల్ బయట పెట్టాడు రఘు.

వింటూనే, “తప్పురా – మనకీ చెల్లెళ్ళున్నారు!” అన్నాడు గణేష్ వెంటనే.

ఆ మాట అన్నప్పుడు గణేష్ గొంతులో బాధలేదు. జాలి లేదు. చెయ్యబోయేది తప్పన్న తడబాటూ లేదు.

గణేష్ తప్పుని నిరసించడం లేదనీ, తాము చెయ్యబోయేది తప్పు కాదని నచ్చజెప్పమంటున్నాడనీ గ్రహించిన రఘు, “తెరమీద ఇలియానాని చూసి చెల్లెళ్ళి గుర్తుచేసుకుంటామా? ఇదీ అంతే” అన్నాడు.

“కానీ – అసలు రాగింగే తప్పని కాలేజిలో బాన్ చేసారు కదురా–” అన్నాడు గణేష్ మళ్ళీ అదే గొంతుతో.

“పెళ్ళికి వరకట్నం తప్పని ఎప్పుడనగానో చట్టమొచ్చింది. కానీ మనమిప్పుడు ఇంజనీరింగు చదువుతున్నదే కట్నం కోసం. దేని దారి దానిదే” అన్నాడు రఘు.

“సరే – ఐతే అబ్బాయిలు అబ్బాయిల్నీ, అమ్మాయిలు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

శ్రీ దూర్వాసుల దక్షిణామూర్తి, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ (ఉరఫ్) రాయుడమ్మ స్మారక పురస్కారం (రు.10,000/-) పొందిన నవల

# వదినా- గొబ్బెమ్మో

పల్లెటూళ్ళల్లో పుష్కలంగా దొరికే వాట్లో పైరగాలి, పచ్చని చెట్లు, పంట పొలాలతో పాటు ఆవు పేడ కూడా ఒకటి. మిగతా వాటి సంగతి ఏమోకానీ మా వదినకు నచ్చినది మాత్రం ఆవు పేడే. ఎందుకంటే, ప్రతీ సంక్రాంతికీ ఆవు పేడతో పిడకలు చేసి భోగి మంటల్లో వస్తే కానీ భోగి పండగ కాదు, గొబ్బెమ్మలు చేసి పూజలు చేస్తేకానీ సంక్రాంతీ కాదు. ఈ విషయాలు కూడా మా వదినకీ పెళ్ళయ్యి మా ఇంట్లో మొట్టమొదటి సంక్రాంతి పండుగ చేసుకున్నప్పుడే తెలిసాయి. సంక్రాంతి సమయంలో పల్లెటూళ్ళకి హరిదాసులు, పగటి వేషగాళ్ళు, బసవన్నలు, జంగమ దేవరలూ వగైరాలు వచ్చినా గోమయం (ఆవు పేడ) ప్రాసస్థ్యం వల్ల కాబోలు, ఆవిడకు అదే ముఖ్యం అయ్యింది.

అంతకుముందు మా వదినకి సంక్రాంతి పండగల్లో గొబ్బెమ్మల పాత్ర గురించి తెలియదా అని మీకు అనుమానం రావచ్చు. ఆవిడని నేను అడిగి తెలుసుకున్న దానిని బట్టి ఆవిడ పెరిగిన ఊళ్ళోల్లో ఎవ్వరికీ చూచాయగా తప్ప ఈ విషయం తెలిసినట్లు లేదు. ఆవిడ ఒక మాదిరి పట్టణాల్లో పెరగడమూ, ఆ పట్టణాల్లో కూడా ఆవుల జనాభా కంటే గేదెల జనాభా ఎక్కువగా ఉండడమూ కూడా కారణం అని నా సూక్ష్మబుద్ధితో గ్రహించగలిగాను.

పెళ్ళయిన వేళావిశేషమో, మా వదిన అదృష్టమో కానీ మళ్ళీ సంక్రాంతి వచ్చేసరికి, మా అన్నయ్యకి హైదరాబాదులో ఉద్యోగం రావడం, సకుటుంబ సపరివార సమేతంగా – అనగా సదరు మా వదినతో – అన్నయ్య అక్కడ కాపురం పెట్టటమూ జరిగిపోయాయి. కొత్త ఉద్యోగం కావడం వల్ల మా అన్నయ్యకి తగినంత శలవు దొరకలేదు. మరి మా అన్నయ్యని వదిలుండడం ఇష్టం లేక మా వదిన కూడా హైదరాబాదులోనే ఉండిపోయింది. సిరా లేని కలమూ, పెట్రోలు లేని స్కూటర్, చుట్టాలు లేని పండగా దండగ అనే సిద్ధాంతం ఒకటి మా వదిన అప్పటికప్పటికి తయారు చేసుకుని మా అమ్మగారికి, వాళ్ళమ్మగారికీ ఉత్తరాలు రాసింది. వాటి సారాంశము ఏమిటంటే, మేమందరమూ హైదరాబాదు వస్తే అక్కడే పండగా చేసుకోవచ్చు అని. వచ్చేటప్పుడు పనిలో పనిగా పల్లెటూళ్ళో పుష్కలంగా దొరికే ఆవు పేడ కూడా కొంచెం తీసుకుని రావలసిందిగా విన్నవించుకుంది.

అప్పటికే ఎవరి ప్రణాళికలు వాళ్ళకు ఉండడంతో ఎవ్వరికీ కుదరక ఆఖరికీ ఏబ్రాసిలాగా ఖాళీగా వున్న నన్ను హైదరాబాదు పంపించాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకుని నా ప్రమేయం లేకుండానే టిక్కెట్లు తెప్పించేసారు మావాళ్ళు. ఏ కారణం వల్లనో 'ఆవు పేడ' అన్న పదాన్ని ఎన్నిరకాలగానో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి అది 'ఆవుపాలతో చేసిన పేడా'గా అర్థం చేసుకొని పాలకోవా ఒక 10 కేజీలు కూడా పంపించారు.

హైదరాబాదులో దిగిన వెంటనే కుశల ప్రశ్నలూ అవీ అయ్యాకా నేను ఆవుపేడ తెచ్చానో లేదో కనుక్కుంది. త్వరలోనే జరిగిన పొరపాటు గ్రహించడం, ఆ వెనువెంటనే దానిని సరిదిద్దడానికి ప్రణాలికా – సిద్ధం అయిపోయాయి. ఆవిడ వాళ్ళ ఇంటికి ఐదు ఆరు కిలోమీటర్ల దూరంలో ఒక ఆవుని రోడ్డు మీద చూడడం తటస్థించడం వల్లనూ, మనుష్యులలాగా ఆవులు కూడా పొద్దున్నే మలమూత్రవిసర్జన చేస్తాయి అన్న కామన్‌సెన్సు వల్లనూ, పండగ ఇంక రెండు రోజుల్లోనే వస్తున్నది అన్న తొందర వల్లనూ, ఆవిడ అప్పటికప్పుడు మోపెడ్ వేసుకుని బయలుదేరి వెళ్ళిపోయింది. ఆ తొందరలో నాకు, అన్నయ్యకీ కాఫీ టిఫెన్ల సంగతి కూడా మర్చిపోయింది.

అన్నయ్యకు ఆఫీసుకు టైం దగ్గర పడుతూండడంవల్ల మేము దగ్గరలోనే ఉన్న హూటల్లో కాఫీ టిఫెన్లు ముగించుకుని – అన్నయ్య ఆఫీసుకీ, నేను ఇంటికీ బయలు దేరాము. ఒకవేళ వదిన భోజనాల సమయానికి కూడా ఇంటికి రాకపోతే ఏమీ కంగారు పడవద్దనీ ఈ హూటల్లోనే భోజనం చేసెయ్యమనీ చెప్పి అన్నయ్య నా చేతిలో వద్దన్నా

రాయవరపు ఆదినారాయణరావు


(మిగతా భాగం పత్రికలో చదవండి)




ఈ కథాసంపుటిలో జీవనపోరాటం అనే కథతోబాటు మరో యిరవైఒక్క కథలున్నాయి. జనజీవితంలోంచి ఎన్నుకొన్న సాధారణ అంశాల చుట్టూ అల్లిన చిన్న కథలు, భావోద్వే గంతో కొనసాగిన కథనం – సమస్యలను ఏకరువు పెట్టడమే కాకుండా పరిష్కార మార్గాలు సూచించే ప్రయత్నం – ఈ కథల్లో గోచరిస్తుంది.

మానసికంగానూ, భౌతికంగానూ ఎదగని స్పాస్టిక్ బాలుని తల్లి, ఆ కుర్రవానిని అడుగడుకీ ఆదుకోకుండా, అతని ప్రయత్నాలకే వదిలేస్తుంది. ఓ రోజు దినచర్యలో కుర్రవాడు మూడు చక్రాల సైకిలు మీద కూర్చుని, తలుపుగడియ తీయడంలో కృతకృత్యుడౌతాడు. ఆ తల్లి హృదయం గర్వంతో పొంగుతుంది. ఆనందంతో నిండుతుంది. వైకల్యాలున్న సంతానాన్ని పెంచి పెద్ద చేయడంలో తల్లిదండ్రులు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలన్న సందేశాన్నిచ్చే చక్కటి కథ.

అతివేగంగా తరాల అంతరాలు మారుతున్న రోజుల్లో, అత్తా కోడళ్ళ అనుబంధాలు కొత్తరూపులు సంతరించుకొటున్నాయి. వృద్ధా శ్రమాలు, కారణంతో నిమిత్తం లేకుండా అందర్నీ అక్కున జేర్చు కొంటున్నాయి. విద్యాధికురాలైన ఓ కోడలు అత్తగారిని బయటకు పంపేటందుకు యింట నిత్యంగా పోరుపెడ్తూ ఉంటుంది. అత్తలో కూడా యిల్లు వదిలిపోతూనే బావుంటుందన్న ఆలోచన కలిగినా, కనిపెంచిన కొడుకుని వదిలి ఎందుకు వెళ్ళాలన్న పట్టుదలతో యిద్దర్నీ కూర్చోబెట్టి కడిగి పారేస్తుంది. కోడలు నోరు మూతపడు తుంది. జీవనపోరాటంలోని ఈ ముగింపు యిలాంటి యితర కథలకి భిన్నంగా ఉంటుంది.'పోయినోళ్ళ తీపి గురుతులు' అన్న కథలో – స్వంత ఊరు చూడని ఓ మూడోతరం ప్రవాసాంధ్రుడు అమెరికా నుంచి వస్తాడు. అడుగడుగునా అందర్నీ అనుమానిస్తూ, ఓ టాక్సీలో ప్రయాణం చేస్తాడు. ఆ టాక్సీ డ్రైవర్‌కి అమెరికా వెళ్ళాలనే ఆశ. యిరువురి సంభాషణల్లోనూ ఫిజిక్సు, కెమిస్ట్రీలు నడు స్తాయి. చివరకి ఓ అవగాహన ఏర్పడుతుంది. తాతల కాలంనాటి యింటిని అమ్మేద్దామని వచ్చిన అతను, ఆ పల్లెలోని మనుషుల మంచి మనసులను చూపి, తన మనసు మార్చు కొని, ఆ ఊరిలో జరిగే శుభకార్యాలకి యింటిని ఉపయోగించుకోమని ఊరిపెద్ద లకి చెప్పి తిరుగు ముఖం పడ్తాడు. టాక్సీ డ్రైవరు యింగ్లీషులోనూ, యితగాడు తెలుగులోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొంటూ ఉంటారు.




**జీవన పోరాటం** (కథల సంపుటి) :: రచయిత్రి : గంటి భానుమతి :: పేజీలు : 211::మూల్యం : రు.100/- :: ప్రచురణకర్తలు : గంటి ప్రచురణలు, హైదరాబాద్ – 500 076 :: ప్రాప్తిస్థానం : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

కథావస్తువులన్నీ పరిచయమున్నవే అయినా, కాస్తంత భిన్నంగా చెప్పే ప్రయత్నం చేశారు రచయిత్రి. ఈ సాధనలో కృతకృత్యులయ్యా రనే చెప్పుకోవచ్చు.

కథలన్నీ చదివిన తర్వాత, ముందుమాటలు చదడం జరిగింది. ఒకరు 'ఈమెకు చిన్న చిన్న అంశాల చుట్టూ కథలల్లే నేర్పు ఉందని ప్రశంసించారు. అది వాస్తవమేనన్న సంగతి కథలన్నీ చదివిన తర్వాత విశదమౌతుంది. మరొకరు ఈమె 'కథామతి, వేగవతి' అని వక్కాణించారు.

అయితే ఈ వేగాన్ని గురించి కొంత చెప్పక తప్పదు.

వాక్యనిర్మాణం చేసుకొంటూపోయారేగాని, వెనుతిరిగి చూసుకో లేదన్న అభిప్రాయం కలుగుతుంది. విరామ చిహ్నాలు గాలికి ఎగిరి పోయాయనిపిస్తుంది. హోరుమని కురుస్తున్న వర్షంలో తడిసిన చున్నీ పరపర లాడుతూ ఎగురుతోందంటే, ఎలా సాధ్యమనిపిస్తుంది! 'మరో ఉమ్రావ్ జాన్ కాకుండా' అనే కథలోని ఓ వాక్యం; "శుభవార్త మేడం ఈ పాప తల్లిదండ్రులు దొరికినట్లే ఇంక ఈ పాపని వదలి, మీరు నిశ్చయించు కొన్నాను" – (యథాతథం). రచయిత్రి పరుగల కిదో చిన్న నిదర్శనం. యిలా ఎన్నో!

అక్కడక్కడా చేసిన మాండలిక పద ప్రయోగాలలో కృతకత్వం గోచరించింది కాని, సహజత్వం కనబడలేదు.

'శబ్దమూ, నిశ్శబ్దమూ' అన్న పదాలు చాలా కథల్లో, చాలాచోట్ల 'శబ్ధమూ, నిశ్శబ్ధమూ' అని ముద్రింపబడడంతో, యివే ఒప్పులేమో నన్న భ్రాంతికి గురవడం జరిగింది. యిలాగే ఎన్నో పదాలు ఘోరాతి ఘోరంగా ముద్రింపబడ్డాయి. రచయితలే తమతమ పుస్తకాల్ని ముద్రించుకోవలసిన పరిస్థితుల్లో, డి.టి.పి. దౌర్జన్యాలని కూడా రచయితలే సరిచేసుకోవాలి. అదీకాక, ప్రచురణకర్తలు కూడా తామే అయిన పక్షంలో, ముద్రారాక్షసాల్ని దిద్దుకోవలసిన బాధ్యత తప్పక వహించాలి. కాని పక్షంలో ఎంతో బాగా రాశామనుకొన్న రచనలు కూడా అభాసుపాలవుతాయి.

❖ ❖ ❖

ముందు పరిచయంగా తనకు తానే చేసిన ఇకిలింతలతో సహా ఈ పుస్తకంలో మొత్తం ముప్ఫై మూడు విసుర్లున్నాయి. యివి ఇవటూరి సురేష్‌గారి కోరిక మేరకు కశనశర్మగారు ఓ


వెబ్ పత్రిక కోసం రాసినవి. కాలం రైటర్‌గా కననశర్మగారి మూడో ప్రయత్నటమిది. హాస్యం రాసేవాళ్ళ చేతిరాత వంకర్లు పోతుందన్న ఆయన అభిప్రాయంతో ఎంతవరకూ ఏకీభవించాలో తెలియదుగాన, తెలుగులో ఆయన పెట్టిన సంతకం చూసిన తర్వాత 'సరేలే' అని సరిపెట్టుకోవచ్చు.

రాతలు యిష్టదేవతాస్తుతి(సుత్తి)తో మొదలవుతాయి. వెంకటేశ్వరుడా, రాముడా, జీసస్ క్రీస్తా, అల్లానా, బుద్ధుడా, నిన్న మొన్ననే దైవత్వం ఆపాదించబడ్డ సాయిబాబానా (షిర్డీ, సత్య, బాల యిత్యాది) అన్న మీమాంసలో పడి, చివరకు ఆంజనేయస్వామిని అనుసంధానం చేసుకొని, విమర్శక పిశాచాలని పారద్రోలమని మొక్కుకొని ముందుకు కొనసాగుతారు. కొన్ని తరహా కథలనే ఆకాశానికెత్తే చట్రంలో బంధించబడ్డ విమర్శక చక్రవర్తుల మీద ఓ విసురు విసిరి, ఓ దంతంతో కొరికి ముందు కురుకుతారు.

సందర్భానికిదగ్గ వస్త్రధారణ చెయ్యకపోతే కలిగే అపార్థాలని ప్రస్తావించి, సమయపాలన లేని సభాసమావేశాల్ని గురించి కాస్త ఘాటుగానే హెచ్చరిస్తారు. అమెరికాలోనే తెలుగు వాళ్ళు తెలుగు మాట్లాడుతారనీ, యిక్కడ భాషాపరంగానూ, ఉచ్చారణా పరంగానూ తెలుగు వింత ధోరణులను పట్టిపోతుందని వాపోతారు.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలే శత్రువులు కనుక, పురాభివృద్ధి పథకాలన్నీ ప్రజలకి కొరుకుబడని రీతిలో రచియించబడ్డాయని ఓ చిదంబర రహస్యం చెప్పేస్తారు. నగరాల్లో వాహనాల్ని నడిపే చోదకుల్ని రాజు కంటే మొండివాడనీ, మంత్రి కుర్చీలో కూర్చున్న పార్టీ మెంబరులాంటివాడనీ వర్ణిస్తూ, నడిచేవాళ్ళే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తారు. నిబద్ధులైన ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లని కొలతలు – తూనికల విభాగాని కెందుకు బదిలీ చేస్తారో కారణం వివరిస్తారు. ఓ పక్క తెలుగు అంతరించిపోతోందన్న యిది చాలామందిలో వ్యథ కలిగిస్తోన్నా, ఎంత లేదనుకొన్నా మూడు వేల పైచిలుకు రచయితలు తమ సాహిత్య కుసుమాలని వెదజల్లుతోనే ఉన్నారు. ఒకరు పెట్టిన చీర మరొకరికి పెట్టినట్టుగా, రచయితలు రాసిన పుస్తకాలు చేతులు మారుతున్నాయేగాని అమ్ముడు పోవట్లేదన్న సత్యాన్ని వివరిస్తూ రచయితల్ని ఊరడిస్తారు.

యిలా యిలా మనం అతిసాధారణమనుకొన్న అనేక విషయాల మీద హాస్యస్ఫోరకంగా ప్రస్తావిస్తూ పాఠకులకి వినోదం కలిగిస్తారు. ఈ మధ్య వాస్తు వెర్రి తలలు వేస్తోంది. అద్దెకుండేవాడూ వాస్తుని చూసుకొంటున్నాడు. సిద్ధాంతులేకాకుండా, యింటి నిర్మాణంలో పాల్గొనే తాపీ మేస్త్రీలూ, వడ్రంగులూ కూడా వాస్తు




**కోతి రాతలు** (www.apweekly.com లో ధారావాహి కంగా ప్రచురింపబడిన హాస్యతోరణం : 2004–2005) :: రచయిత : కవనశర్మ :: పేజీలు : 93 :: మూల్యం : 50 రూపాయలు :: ప్రచురణకర్తలు : వాహినీ బుక్ ట్రస్, హైదరాబాద్ – 500 044 :: ప్రాప్తిస్థానం : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

వాస్త్ర నిపుణులైపోతున్నారు. (సమీక్షకుడి ఓ అనుభవం : మేమద్దెకుంటున్న యింటిపక్కన ఒకాయన తన స్థలంలో యిల్లు కట్టడం ప్రారంభించాడు. ఆయనకి శాస్త్రాల మీద నమ్మకం లేదు. అయినా తాపీ మేస్త్రీ ఈశాన్యం మూల పునాది గొయ్యి తవ్వి శంకుస్థాపన చేయించాడు. ఆ తర్వాత నైరుతి గొయ్యిలోంచి కాంక్రీట్ కాలంలు వేయనారంభించాడు. 'మీకు నమ్మకం లేదు కదా, నేనే మూల నుంచి యిల్లు కడితే మీకెందుకు? మీకు కావల్సిందల్లా నికార్సయిన నిర్మాణం, అంతేకదా?' అని ఆయనగారి నోరు నొక్కేశాడు.

పాఠకులకి ఆరోగ్యవంతమైన కాలక్షేపం కలిగించడంతోపాటు, కాస్తంత ఆలోచనలో కూడా పడవేసే రచనలు వ్యంగ్యస్ఫూర్తిగా, హాస్యస్ఫూర్తిగా చేయడంలో కవనశర్మగారు సిద్ధహస్తులు. అభినందనీయులు!

– పి.వి.ఆర్


Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.